# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం
హైదరాబాద్

నెం AA4/5(1) /2000 AD

అక్టోబర్ 10 2000

## అకౌంట్స్ సర్క్యులర్ నెం 8/2000-01

ఎ పి యస్ ఆర్ టి సి యస్ ఆర్ బి యస్ ట్రస్ట్‌లు ఎ పి యస్ ఆర్ టి సి ఇ టి & సి సి యస్ పాలకవర్గం వారు మాజీ సభ్యులకు చెల్లించవలసిన నెలసరి ఆర్థిక ప్రయోజనం మొత్తాలను డిపోమేనేజర్ కార్యాలయం ద్వారా చెల్లించే సదుపాయం కల్పించాలని కోరారు వీరి అభ్యర్థన - సంక్షేమ కార్యక్రమానికి సంబంధించినది - కనుక సమ్మతించడమైనది ఎస్ ఆర్ బి యస్ లబ్ధి దారులకు నెలసరి ఆర్థిక ప్రయోజనం మొత్తాలు డిపో మేనేజర్ కార్యాలయం ద్వారా చెల్లించే ప్రక్రియను తూర్పుగోదావరి రీజియన్ డిపోల్లో ప్రయోగాత్మకంగా నిర్వహించడం జరిగినది ఈ ప్రయోగ ఫలితాల ఆధారంగా అన్ని డిపోల ద్వారా సదరు నెలసరి చెల్లింపులు జరపాలని నిర్ణయించడమైనది కనుక ఈ దిగువ ఆదేశాలు జారీచేయబడుతున్నాయి

1 డిపో మేనేజర్ ఆఫీసు యొక్క బ్యాంక్ ఖాతా ఉన్న బ్రాంచ్‌లో మాత్రమే సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని పై రెండు సంస్థల కార్యదర్శులు తమ లబ్ధిదారులకు సూచించాలి

2 లబ్ధిదారులు సదరు బ్యాంక్ యొక్క బ్రాంచిలో సేవింగ్స్ ఖాతా ప్రారంభించి ఖాతా నెం బ్రాంచి నెం బ్రాంచి కోడ్ నెం మరియు బ్యాంక్ పేరు మొదలైన వివరాలు స్పష్టంగా సంబంధిత ( ఎస్ ఆర్ బి యస్ సి సి యస్ ) కార్యదర్శులకు విధిగా తెలియజేయాలి

3 పై విధంగా ఖాతా ప్రారంభించని లబ్ధి దారులకు నెలసరి చెల్లింపుల విషయంలో ఆయా సంస్థల కార్యదర్శులు తగిన ఏర్పాటు చేసుకోగలరు

4 లబ్ధి దారు పేరు స్టాఫ్ నెంబరు (సి సి యస్ విషయంలో) లేక ఎమ్ యస్ (యస్ ఆర్ బి యస్ విషయంలో) సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ నెంబరు చెల్లించవలసిన మొత్తం మొదలైన వివరాల జాబితా రెండు కాపీలను పై సంస్థల కార్యదర్శులు ప్రతినెల 25వ తేదీ లోపు సంబంధిత డిపో మేనేజర్‌కి పంపించాలి

5 డిపో మేనేజర్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగం వారు సి సి యస్ మరియు యస్ ఆర్ బి యస్ చెల్లింపు మొత్తాలను పే - ఆర్డర్ సిద్ధంచేసి ఎ హెచ్ 1825 (నెలసరి చెల్లింపులు) కు కేటాయించాలి కార్యదర్శులు పంపిన జాబితా యొక్క రెండవ కాపీని జత చేసి పే - ఆర్డర్‌తో పాటు పంపించాలి

6 యస్ ఆర్ బి యస్ నెలసరి చెల్లింపులకు మరియు సి సి యస్ నెలసరి చెల్లింపులకు సంబంధించిన మొత్తానికి ఒకే అకౌంట్ పేయీ చెక్కును యువర్ సెల్వ్స్ (**Yours Selves**) పేరిట డిపో మేనేజర్ జారీ చేయాలి

7 డిపో మేనేజర్ ఆఫీసు అకౌంట్స్ విభాగం వారు యస్ ఆర్ బి యస్ మరియు సి సి యస్ చెల్లింపుల జాబితా మొదటి కాపీని చెక్కుతో పాటు బ్యాంకుకు అందజేయాలి వీటితో పాటు జాబితాలో పేర్కొన్న మొత్తాలను ఆయా లబ్ధి దారుల ఖాతాలకు నెలలోని మొదటిరోజే జమ చేయవలసిందిగా కోరుతూ లేఖ కూడా జత పరచాలి నెలలో మొదటి పని దినం యొక్క పనిగంటలలోనే చెల్లింపు మొత్తాలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసేందుకు వీలుగా బ్యాంకు వారికి చెక్కును సాధ్యమయినంత ముందుగానే అందజేయాలి

8 ఈ మొత్తాల చెల్లింపును ఎ హెచ్ 2825 లోని డెడిట్ ను రద్దు చేస్తూ డిపో మేనేజర్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగం వారు డెబిట్ అడ్వైస్ అకౌంట్స్ ఆఫీసర్ (పి ఏ) / హెడ్ ఆఫీస్ కు చెక్కు జారీ చేసిన నెలకు సంబంధించిన లెక్కలోనే పంపించాలి ఈ డెబిట్ అడ్వైస్ లో యస్ ఆర్ బి యస్ చెల్లింపు మొత్తం మరియు సి సి యస్ చెల్లింపు మొత్తం విడి విడిగా చూపాలి

9 డిపోల వారీగా అవసరమైన నిధుల సమాచారాన్ని సంబంధిత కార్యదర్శులు ఆయా డిప్యూటీ సి ఎ ఓ / ఎ ఓ లకు సకాలంలో తెలియజేయాలి

10 అకౌంట్స్ ఆఫీసర్ (పి & ఎ) / హెడ్ ఆఫీసు వారు యస్ ఆర్ బి యస్ సి సి యస్ యొక్క నెలసరి రికవరీ మొత్తాలను పై చెల్లింపు మొత్తాలను మినహాయించి చెల్లించాలి

11 లబ్ధిదారు మరణించడం గానీ లేక లబ్ధిదారు తన బ్యాంక్ ఖాతాను మరోచోటికి బదిలీ చేసుకోవడం గానీ సంభవించినపుడు చెల్లింపుల జాబితాలోని సదరు లబ్ధిదారు పేరు తదితర వివరాలు కొట్టి వేసి మిగిలిన లబ్ధిదారులకు చెల్లించవలసిన మొత్తానికి మాత్రమే బ్యాంక్‌కు చెక్కు జారీ చేయాలి ఈ విధంగా మినహాయించిన (కొట్టివేసిన ఖాతా) మొత్తాల వివరాలను సంబంధిత కార్యదర్శులకు తదుపరి చర్య నిమిత్తం పంపించాలి

ఈ ఆదేశాలు 1 నవంబరు 2000 నుండి చెల్లింపదగిన మొత్తాలకు అమలులోనికి వస్తాయి హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో నివసించే లబ్ధిదారులకు ఈ ఆదేశాలు వర్తించవు

సం॥
(కె ఆనందయ్య)
వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్